దొడ్డా నర్సయ్య జీవితం యువతకు ఆదర్శం

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

వర్ధంతి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

చిలుకూరు, జనవరి19 : కామ్రేడ్ దొడ్డా నర్సయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం చిలుకూరులో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కామ్రేడ్ దొడ్డా నర్సయ్య వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సాయుధ పోరాటంలో దొడ్డా నర్సయ్య తన కంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నట్లు తెలిపారు. చిలుకూరులో ఆంధ్ర మహాసభ ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. ఉద్యమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకుడు పల్లా వెంకట్‌రెడ్డి, బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, దొడ్డా నారాయణరావు, ప్రముఖులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, అందె సత్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి : ఎంపీపీ రవీందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, జనవరి 19 : సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న బాల బాలికలకు మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వసతి గృహాల అధికారులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వసతి గృహాల్లో ఉండే బాలబాలికలకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వసతి గృహాల అధికారులు హుస్సేన్, నాగేందర్, గిరిధర్‌రెడ్డి, ఇందిర, శ్రీదేవి, జానయ్య పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాపై ప్రజాభిప్రాయ సేకరణ

పాలకవీడు, జనవరి19 : 18 గంటల నిరంతర త్రీఫేజ్ విద్యుత్ సరఫరా వద్దని కల్మటితండా గ్రామస్తులు విద్యుత్ అధికారులకు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం జాన్‌పహాడ్, కల్మటితండా, చెరువుతండా, జాన్‌పహాడ్ దర్గా గ్రామాల్లో హుజుర్‌నగర్ విద్యుత్ శాఖ డీఈ వెంకటకృష్ణ స్థానిక విద్యుత్ అధికారులతో అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా డీఈ వెంకట కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ.. వ్యవసాయానికి 18 గంటల విద్యుత్ సరఫరా కారణంగా తమ గ్రామాల్లో బోర్లు ఎండిపోవడంతోపాటు భూగర్భ జలాలు అడుగంటుతున్న కారణంగా 12 గంటల విద్యుత్ మాత్రమే సరఫరా చేయాలని కొందరు విద్యుత్ డైరెక్టర్ ఆపరేషన్స్ అధికారి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారని, ఆయన ఆదేశాల మేరకు ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాపై గ్రామస్తుల అభిప్రాయ సేకరణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాన్‌పహాడ్, చెరువు తండా గ్రామాల ప్రజలు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అభిప్రాయం తెలిపారని, జాన్‌పహాడ్‌దర్గా, కల్మటితండా ప్రజలు మాత్రం 12 గంటల సరఫరా చాలని అభిప్రాయం వెల్లడించారని చెప్పారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బోగోట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి పోలిపాక శ్రీకాంత్, తండ్రి: పోలిపాక అలియాస్ పాట్టిపాక చినజేర్యయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకొన్నాము. కావున సదరు వ్యవహారమున సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతర-ములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్ రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ జాజిరెడ్డిగూడెం, గ్రామ పంచాయితి బోర్డు అర్వపల్లి పరిధిలోని ఇ.నెం. 4-44 గా నమోదు కాబడిన ఇంటి విస్తీర్ణము: 161 చ.గజాములు సరియగు 134.61 చ.మీటర్లు కలిగిన ఖాళీ స్థలములో నిర్మించబడిన ఇంటి కట్టుబడి విస్తీర్ణము: 1445చ.అడుగులు (ఆర్.సి.సి) తో నిర్మాణము గల ఇల్లు తుంగతుర్తి వెళ్ళు రోడ్డునకు ఉండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది. హద్దులు: ఉత్తరం: నల్లగుంట్ల శ్రీనివాస్ గారి ఇల్లు, దక్షిణం: వనం రమేష్ గారి ఇల్లు, తూర్పు: అర్వపల్లి రాంబాబు అయ్యగారి ఖాళీస్థలము, పడమర: అర్వపల్లి నుండి తుంగతుర్తి వెళ్ళు రోడ్డు.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

ఓటరు నమోదుపై అవగాహన

నూతనకల్, జనవరి 19 : నూతన ఓటరు నమోదు కార్యక్రమం సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నట్లు తాసీల్దార్ శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం తాసీల్దార్ కార్యాలయంలో నూతన ఓటర్ల నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 20, 21 తేదీల్లో ఓటరు నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీటీ శ్రీధర్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

SRI AUROBINDO INSTITUTE OF RURAL DEVELOPMENT
Krishi Vigyan Kendra (ICAR)
Gaddipally (V), Garidepally (M), Suryapet District, Telangana State-508201

The advertisement (Dated: 29.07.2023 - Namaste Telangana, Daily News Paper) for the post of Senior Scientist & Head of Krishi Vigyan Kendra, Gaddipally, Suryapet district (NGO) is withdrawn due to administrative reasons.
For details please contact: Mobile Nos: 9290615952, 7569864716
Email Ids:gaddipally_kvk6@yahoo.co.in, sairdkvkgaddipally@gmail.com

Sd/- Dr.M.Snehalatha
Secretary SAIRD

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
R SRIKANTHA, S/o. YADAGIRI, Occupation: Govt. Employee Address: Sharanya Green Homes, Miryalaguda, Nalgonda, have changed my name to RASAMALLA SRIKANTH, S/O.RASAMALLA YADAGIRI. NLG-

CHANGE OF NAME
GANJI NARASIMHA SWAMY, S/o. SATYA NARAYANA, Occupation: Business, Address: Vemulapally, Nalgonda, have changed my name to GANJI NARSIMHA S/O.GANJI SATHYAM. NLG-

EDUCATION
★ Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339. NT-319803-All

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073. NT-319415-All

కావలెను
★ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 9640248588, 9365043965. NTW-323056

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన మేరకు జాగ్రత్తగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంకు అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: దర్గాపల్లి, మం: నల్గొండ.
నల్గొండ : 9182777626 | నల్గొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | కొత్తపల్లి : 9182777630 | ఉమ్మడి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | చౌటుప్పల్ : 9182777630 | రామన్నపేట : 9182777630

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే మందుల సామేల్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, జనవరి 19 : నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో 81 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలో వెంపటి గ్రామంలో 40 ఏండ్లుగా ఏ ఎమ్మెల్యే చేయలేని ఎస్సీ కాలనీలో హై టెన్షన్ వైర్లను తొలగించడం జరిగిందన్నారు. అలాగే అర్వపల్లి మండల కేంద్రంలో 8 ఎకరాల దళిత భూమిలో మురుగునీరు పారుదలకు పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండల కేంద్రంలోని ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేస్తానని, తాసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరగా నూతన భవనం నిర్మాణానికి హామీ ఇచ్చారు. మార్చి 31 వరకు ఎస్సారెస్పీ జలాలు కాల్వల ద్వారా వస్తాయని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు వంద రోజుల్లో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, తాసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, డీటీ హరిశ్చంద్రప్రసాద్, డీసీసీబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధాకిషన్‌రావు, ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, మధుసూదన్‌రావు, చింతకుంట్ల వెంకన్న, ముత్యాల వెంకన్న, కటకం సూరయ్య, రేతినేని శ్రీనివాస్, రాంబాబు, కొండరాజు, గంగరాజుయాదవ్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుజాతాశ్రీనివాస్‌గౌడ్

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ కృషి

- ఎంపీపీ సుజాతాశ్రీనివాస్‌గౌడ్

గరిడేపల్లి, జనవరి 19 : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ టీఎస్ చేస్తున్న కృషి ఎనలేనిదని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సువర్ణ, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు గోదేశి దయాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుందరి శ్రీనివాస్, బొంత సైదిరెడ్డి, మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మైనం ప్రభాకర్, ఎర్ర కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కందిమళ్ల సైదులు, కార్యదర్శి జానయ్య, మండల అసోసియేట్ అధ్యక్షుడు మేకల సందీప్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మాపురంలో వైద్య శిబిరం

నాగారం, జనవరి 19 : వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు అందజేశారు. అలాగే టీబీ వ్యాధి నిర్ధారణ కోసం శాంపిల్స్ సేకరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటపల్లి సుధాకర్, ఉప సర్పంచ్ జాటోతు శ్రీనివాస్, వైద్య సిబ్బంది డాక్టర్ విజయ్, ఏఎన్ఎం స్వప్న, శోభారాణి, భాగ్యమ్మ, సోమలక్ష్మి, వెంకన్న, సైదులు, యాకయ్య పాల్గొన్నారు.

పెద్దగుట్టపై బ్లాస్టింగ్ క్రషర్ నిర్వహణపై విచారణ

ఆత్మకూర్.ఎస్, జనవరి 19 : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కేఎస్ఎన్ఎల్ పెద్దగుట్ట క్రషర్ బ్లాస్టింగ్‌పై గ్రామస్తులు, రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు శాఖల అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేపడుతున్నారని, బోర్లు పూడిపోతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పెద్దగట్టు పరిసరాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అలాగే క్రషర్ నిర్వహణ ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉన్నదని ఫిర్యాదులు రావడంతో అక్కడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఆర్డీఓ కృష్ణయ్య మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు, రైతులు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు చెప్పారు. గుట్ట సర్వే నంబర్ తప్పుగా నమోదైనట్లు చెరువులో ఎఫ్‌టీఎల్ పరిధిలో పెద్దగుట్ట నుంచి క్రషర్ వరకు రోడ్డు పోసి ఆక్రమించారని జిల్లా స్థాయిలో సంబంధిత అధికారుల నుంచి అనుమతుల తీసుకుని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనింగ్ ఏడీ వెంకటరమణ, గ్రామస్తులు కాకి కృపాకర్‌రెడ్డి, పందిరి రాంరెడ్డి, మాధవ రెడ్డి, గిలకత్తుల ఎల్లయ్య, శ్రీను, అబ్బగాని భిక్షం, యాతాకుల మల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- కోదాడ రూరల్ ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రావు

కోదాడ రూరల్, జనవరి 19 : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలపై టోల్‌ఫ్రీ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని కోదాడ రూరల్ ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రావు సూచించారు. శుక్రవారం మండల పరిధి దోరకుంట శివారు నెమలిపురి పునరావస కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు జిల్లా పోలీస్ అధికారుల ఆదేశం మేరకు పోలీస్ కళాబృందం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు కళాబృందం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ వెంకటేశం అధ్యక్షత జరిగిన సమావేశంలో పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- టెక్నో టెడ్ ఐటీ సర్వీసెస్ చైర్మన్ దామోదర్

నాగారం, జనవరి 19 : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని టెక్నో టెడ్ ఐటీ సర్వీసెస్ చైర్మన్ వంగూరి దామోదర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఈటూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదివే 137 మంది విద్యార్థులకు రూ.70 వేల విలువ గల క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పేరాల సరితాయాదగిరి, ఉప సర్పంచ్ రాంపల్లి సోమన్న, హెచ్ఎం వాసం ప్రభాకర్, ఎస్ఎంసీ చైర్మన్ కొరివి యాదగిరి, మత్స్య శాఖ డైరెక్టర్ నర్ల నరేశ్, మండల పార్టీ అధ్యక్షుడు తుడుసు లింగయ్య, సైదులు, పసుపులేటి వెంకట్‌రెడ్డి, వెంకటభిక్షం, సురేశ్, ఉపాధ్యాయ బృందం, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కుల గణనకు కట్టుబడి ఉండాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధనుంజయనాయుడు

కోదాడటౌన్, జనవరి 19 : రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కుల గణన చేపడుతామని చెప్పిన మాటకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడుతామని నేటి సీఎం హామీ ఇచ్చారని, ఆ మేరకు సత్వరమే కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 56 శాతం పదవులు కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక ప్రభుత్వమని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలంతా బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఇనుగుర్తి వెంకటరమణాచారి, యువజన విభాగం నాయకుడు చిలకరాజు శ్రీను పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తే భావితరాలకు ఉజ్వల భవిష్యత్

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు, బీఆర్ఎస్ నాయకులు

- సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు

మఠంపల్లి, జనవరి 19 : క్రీడలను ప్రోత్సహిస్తే భావితరాలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు అన్నారు. క్రీడాకారులు తమలోని ప్రతిభను మెరుగుపర్చుకోవాలని సూచించారు. సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతిని కీ.శే.కేశనబోయిన సైదయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు, కీశే షేక్ ఉద్దండు జ్ఞాపకార్థం వారి కుమారుడు, భారత జాగృతి జిల్లా నాయకుడు మస్తాన్, ఎంపీటీసీ బొమ్మకంటి నర్సింహారావు సహకారంతో రూ.20,016 మీగడంపహాడ్ జట్టుకు, ద్వితీయ బహుమతిని బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ.15,016 యాతవాకిళ్ల సై యూత్ జట్టుకు, తృతీయ బహుమతిని కల్మలచెర్వు జట్టుకు రూ.10,016, చతుర్థ బహుమతిని యాతవాకిళ్ల అంబేద్కర్ జట్టుకు రూ.5,016తో పాటు షీల్డ్‌లను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు, షేక్ మస్తాన్, కేశనబోయిన వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌రాజు, షేక్ సైదా, హుస్సేన్, కాట లింగరాజు, కొత్తూరు వెంకన్న, కుర్రి కాశయ్య, గొట్టం ప్రకాశ్, నాగయాదవ్, బైరి నాగయ్య, లచ్చయ్య, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలి

- ఎంపీపీ వెంకట్‌రెడ్డి

చింతలపాలెం, జనవరి 19 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ కొత్తమద్ది వెంకట్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొల్నేడి శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ జగదీశ్ కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

'తూకాల్లో తేడా వస్తే కఠిన చర్యలు'

చింతలపాలెం, జనవరి 19 : వ్యాపార దుకాణాల్లో వస్తువులు విక్రయించేటప్పుడు తూకంలో తేడా వస్తే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని చికెన్, కూరగాయల షాపులతోపాటు పలు దుకాణాల్లో కాంటాలను తనిఖీ చేసి మాట్లాడారు. అలాగే వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తూకాన్ని సరి చూసు కోవాలన్నారు. వ్యాపారులు కాంటాలను రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు.

నేడు జీపీడీపీపై అవగాహన సమావేశం

మేళ్లచెర్వు, జనవరి 19 : 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ పై శనివారం ఉదయం అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రత్యేకాధికారి అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

సూర్యాపేటలో నీటి సరఫరాకు అంతరాయం

బొడ్రాయిబజార్, జనవరి 19 : సూర్యాపేట పట్టణానికి మంచినీరు సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా ఈ నెల 20, 21 రెండు రోజుల పాటు పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు విషయాన్ని గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చివ్వెంల, జనవరి 19 : బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న దుర్ఘటనలో ఓ యువకుడు మృతిచెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లి శివారులో జాతీయ రహదారి 65పై గురువారం రాత్రి జరిగింది. ఎస్ఐ విష్ణు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఖమ్మంపాటి సాయిరాం (25) కోదాడలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. సహోద్యోగి బామరు చైతన్యతో కలిసి కోదాడకు రోజూ వెళ్లి వస్తుంటాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇరువురు తిరుగు ప్రయాణమయ్యారు. దురాజ్‌పల్లి శివారుకు రాగానే బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో తీవ్రగాయాలై సాయిరాం అక్కడికక్కడే మృతి చెందాడు. సాయిరామ్‌కు భార్య, కూతురు ఉన్నారు.

ఆర్థిక సాయం

గరిడేపల్లి, జనవరి 19 : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల ఎస్సీ కాలనీకి చెందిన అప్పికట్ల శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్(జేపీఆర్)ఆధ్వర్యంలో శుక్రవారం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ జోగు సరోజనమ్మ, ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవిందరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అలాగే అరవింద యువసేన ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, 15 కేజీల నూనె అందజేశారు.

22న మద్యం, మాంసం బంద్ చేయాలి

- అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, రమేశ్

నేరేడుచర్ల, జనవరి 19 : ఈనెల 22న అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నందున గ్రామాల్లో మద్యం, మాంసం బంద్ చేయాలని అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు మెట్టు వేణుగోపాల్ రెడ్డి, పాల్వాయి రమేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ.. 500 ఏండ్లుగా కోట్లాది మంది హిందువులు అయోధ్యలో రామమందిర నిర్మాణం చేపట్టి రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ చేయాలని ఎదురుచూశారని, ఈ నెల 22న ఆ శుభ ఘడియలు వచ్చిన నేపథ్యంలో నేరేడుచర్ల పట్టణం, మండలంలో చికెన్, మటన్, చేపలు తదితర మాంసాహారాలతోపాటు మద్యానికి దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, రాచకొండ రామకృష్ణారావు, రమేశ్, రామ్మూర్తి, నాగిరెడ్డి, కోటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గరిడేపల్లి, జనవరి 19 : అక్రమంగా డీసీఎంలో తరలిస్తున్న 24 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని సంబంధిత వాహన డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. గరిడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గడ్డిపల్లి వైపు నుంచి డీసీఎంలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున గరిడేపల్లిలో పొనుగోడు క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా ఓ డీసీఎం రాగా దానిని ఆపి